క్లుప్తంగా

డిండి తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ


ఆంజనేయులు

డిండి: మండల తహసీల్దార్‌గా అంబటి ఆంజనేయులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. డిండిలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్. తిర్పతయ్య పదోన్నతిపై హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లడంతో జనగామ జిల్లా జాఫర్‌గఢ్ మండల తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఆంజనేయులు ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు.

కళారత్న అవార్డుకు ఎంపిక


గేయ వర్షిణి

మిర్యాలగూడ టౌన్ : బహుజన సాహిత్య అకాడమీ–2024 జాతీయ స్థాయి కళారత్న అవార్డుకు మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీకి చెందిన మైక్రో రైటర్స్ కళాకారిణి గుంటూరు గేయవర్షిణి ఎంపికైంది. ఎంపిక పత్రాన్ని తెలంగాణ బహుజన సాహిత్య అకాడమీ వారు శుక్రవారం గేయవర్షిణికి పంపించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 600 మంది ప్రతినిధులతో సెప్టెంబరు 5న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 8వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్‌లో గేయవర్షిణి పాల్గొననున్నారు.

డీసీసీ స్టార్ క్యాంపేయిన్ కమిటీ చైర్మన్‌కు సన్మానం


వెంకటేష్ గౌడ్‌ను సన్మానిస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య

మిర్యాలగూడ టౌన్ : డీసీసీ స్టార్ క్యాంపేయిన్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన పాలగాని వెంకటేష్ గౌడ్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, నాయకులు ఎర్ర సత్యనారాయణ, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, నూకపంగ మోహన్ తదితరులున్నారు.

సీనియర్ న్యాయవాది వెంకయ్య మృతి


వెంకయ్య(ఫైల్)

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ బార్ అసోసియేషన్ సీనియర్ నాయకుడు, న్యాయవాది దొంతగాని వెంకయ్య (74) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. వెంకయ్య అడిషినల్ పీపీగా, అడిషినల్ గవర్నమెంట్ న్యాయవాదిగా పనిచేశారు. వెంకయ్య 50 ఏళ్లుగా న్యాయవాది వృత్తిలో కొనసాగుతున్నారు. ఆయన మృతికి బార్ అసోసియేషన్ సభ్యులు, పలువురు న్యాయవాదులు సంతాపం తెలిపారు.

కోనోకార్పస్ మొక్కలు తొలగించాలని వినతి

మిర్యాలగూడ : మిర్యాలగూడ డివిజన్‌లో రహదారుల వెంట నాటుతున్న కోనోకార్పస్ మొక్కలను తొలగించాలని తెలంగాణ యువజన హక్కుల సంఘం అధ్యక్షుడు కొండారపు నాగేశ్వర్‌రావు శుక్రవారం ఆర్డీఓ శ్రీనివాస్ రావుకు వినతిపత్రం అందచేశారు. కోనోకార్పస్ మొక్కలతో భూగర్భజలాలు తగ్గిపోవడంతో పాటు ప్రజల ఆరోగ్యాలకు కూడా ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన కిలారి శ్రీను అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి శ్రీను ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు కల్పించాలి

దేవరకొండ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బిహార్ తరహాలో బీసీలకు 46శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శుక్రవారం పట్టణంలోని డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు భాస్కరాచారి, నాగయ్య, కృష్ణాచా రి, సత్యం, అజ్మతుల్లా, రామకృష్ణ, వీరయ్య, యాదయ్య ఉన్నారు.

వ్యవసాయరంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

వేములపల్లి: వ్యవసాయరంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, నాయకులు తంగెళ్ల సత్తిరెడ్డి, పుట్టల కృపయ్య, పుట్టల శ్రీనివాస్, బొంగర్ల వినోద్, నాగవెల్లి మధు, పెద వెంకన్న పాల్గొన్నారు.

‘ఏఎమ్మార్పీ’ రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

- ఎగువ ప్రాజెక్టుల్లోకి చేరుతున్న నీరు
- వానాకాలం సాగుకు నీరందుతుందని గుర్రంపోడు మండల రైతుల ధీమా
- నార్లు పోసుకుని ఎదురు చూపులు

గుర్రంపోడు : కృష్ణానది పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో ఎగువ ప్రాజెక్టుల్లో నీరు చేరుతుండటంతో ఏఎమ్మార్పీ రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఆలస్యంగానైనా వానాకాలం ఒక్క పంటకైనా నీరు అందుతుందనే భరోసాతో రైతాంగం ఉంది. ముఖ్యంగా శ్రీశైలం ప్రాజెక్టులోకి నీరు చేరుతుండటం రైతాంగానికి ఊరట కల్గిస్తోంది. వరద ప్రవాహం ఇలాగే కొనసాగితే గేట్లు ఎత్తే అవకాశం ఉండటంతో సాగర్‌లో నీరు చేరుతుందనే ఆశాభావంతో రైతాంగం ఉంది.

వరిసాగుకే రైతుల మొగ్గు

గుర్రంపోడు మండలంలో 25వేల ఎకరాల్లో ఏఎమ్మార్పీ ఆయకట్టు ఉండగా గతంలో అధిక భాగం పండ్లతోటలు, ఆరుతడి పంటలు సాగయ్యేవి. సరైన దిగుబడులు, మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభించక బత్తాయి విస్తీర్ణం క్రమంగా


గుర్రంపోడులో సిద్ధం చేసిన నారుమడి

తగ్గుతుంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం, మద్దతు ధర కూడా లభిస్తుండటంతో ఆయకట్టులో బోరు బావులు, చెరువుల కింద వరిసాగు క్రమంగా పెరుగుతోంది.

పడిపోయిన భూగర్భజలాలు

రెండేళ్లుగా సరైన వర్షాలు కురవక ఏడాది కాలంగా కాల్వలకు నీటి విడుదల కాక ఆయకట్టులో భూగర్భజలాలు పడిపోయాయి. గతంలో ఆగస్టు నాటికి గుర్రంపోడు మండల వ్యాప్తంగా ఐదు వేల ఎకరాల వరిసాగు కాగా ప్రస్తుతం వెయ్యి ఎకరాలకే పరిమితమైంది. భారీ వర్షాలు కురిసి, కాల్వలకు నీరు ఇస్తే నాట్లు ముమ్మరం చేయాలనే ఆలోచనలో రైతులు ఉన్నారు.

తాగునీటి అవసరాలకే..

ప్రస్తుతం ఏఎమ్మార్పీ ఆయకట్టుకు తాగునీటి అవసరాలకే నీటిని విడుదల చేస్తున్నారు. ప్రతి తూము వద్ద పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించి రైతులు గేట్లు ఎత్తకుండా పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. గేట్లు ఎత్తే ప్రయత్నం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ప్రధాన కాల్వకు ఇరువైపులా వేసుకున్న మోటార్లను తొలగిస్తున్నారు.

నీటిని విడుదల చేయాలి



సరైన వర్షాలు లేక కాల్వలకు నీటి విడుదల కాక ఆయకట్టులో భూగర్భజలాలు అడుగంటాయి. బోర్లు పోయక నాట్లు వేసుకునే పరిస్థితి లేదు. ఆయకట్టులోని చెరువులను క్రమబద్ధంగా నింపితే భూగర్భజలాలు పెరుగుతాయి. నీటి విడుదల ఆలస్యమైతే నార్లు ముదిరిపోయేలా ఉన్నందున చెరువులు నింపాలి.

– రేపాక లక్ష్మీపతి, రైతు సంఘం మండల నాయకుడు

ప్లాస్టిక్ నియంత్రణ అందరి బాధ్యత

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: ప్లాస్టిక్ కవర్ల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని ప్లాస్టిక్ కవర్ల వ్యాపారులు, కూరగాయల వ్యాపారులను కలిసి మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఆగస్టు 1నుంచి ప్లాస్టిక్ కవర్లను నియంత్రిస్తున్నందున వాడకాన్ని, అమ్మకాలను పూర్తిగా తగ్గించాలన్నారు. 7వ తేదీ వరకు మార్కెట్‌లో ప్లాస్టిక్ కవర్ ఉండకూడదని, 15వ తేదీ నాటికి మిర్యాలగూడ నియోజకవర్గం పూర్తి ప్లాస్టిక్ రహితంగా మారాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను ఆయన సందర్శించి మాట్లాడారు. ప్రతి నియోజకవర్గంలోని ఒక ప్రభుత్వ పాఠశాలకు రూ.కోటి నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలిపారు. అందులో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు నిధులను కేటాయించారని


మిర్యాలగూడ : ప్లాస్టిక్ కవర్ల వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

పేర్కొన్నారు. ఆ నిధులతో పాఠశాలలో కావాల్సిన లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ వంటి సదుపాయాలు కల్పిస్తామన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

వేములపల్లి (మాడ్గులపల్లి): మాడ్గులపల్లి మండలంలోని చిరుమర్తికి చెందిన మాజీ సర్పంచ్ కొండ మారయ్య అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శుక్రవారం మారయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జ్వర సర్వే సమగ్రంగా నిర్వహించాలి

- మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో చేపట్టిన ఇంటింటి జ్వర సర్వే సమగ్రంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ ఆదేశించారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 48వార్డుల్లో చేపట్టిన ఇంటింటి సర్వేను పరిశీలించి మాట్లాడారు. సర్వే బృందం ప్రతి ఇంటికీ వెళ్లి నమోదు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం వర్షాలు ప్రారంభమైనందున ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త, చెదారం వేయడం వలన సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సర్వే ఈ బృందాలను మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేతారెడ్డి, మెప్మా సీఓలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు కూడా పర్యవేక్షించారు.

జ్వర సర్వే ప్రారంభం

దేవరకొండ: దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం జర సర్వే ప్రారంభమైంది. మెప్మా, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది బృందాలుగా ఏర్పడి అయా వార్డుల్లో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ


మిర్యాలగూడలో వివరాలు నమోదు చేసుకుంటున్న సర్వే బృందం

సందర్భంగా మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్, వైద్య సిబ్బందితో కలిసి ఆయా వార్డుల్లో పర్యటించే బృందాలు జ్వర పీడుతుల వివరాలు రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు శానిటరీ సిబ్బంది దోమల నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు.సర్వేలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

శిక్ష సంపత్ ప్రోగ్రాంతో నైపుణ్యాభివృద్ధి


వస్తువులను ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

వేములపల్లి: విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు శిక్ష సంపత్ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయుడు రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశలలో విద్యార్థులకు నైపుణ్య విద్యపై డిజిటల్ కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు విద్యతోపాటు చిత్రలేఖనం, హస్తకళలపై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపేందర్, సుధాకర్, వెంకట్‌రెడ్డి, రమణారెడ్డి, రామకృష్ణ, యాదమ్మ, నాగశ్రీ, పద్మ, నాగమణి, వాణిశ్రీ, సైదులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ అధికారులపై ఆర్డీఓకు ఫిర్యాదు

మిర్యాలగూడ : పట్టాభూమిని సాగు చేసుకోనీయకుండా అడ్డుకుంటున్న ఫారెస్ట్ అధికారులపై చర్య తీసుకోవాలని కోరుతూ దామరచర్లకు చెందిన రైతు కుటుంబారు వెంకట్‌రెడ్డి గోవిందమ్మ శుక్రవారం ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ.. తమకు దామరచర్ల గ్రామ శివారులో గల సర్వే నం.602/అలో 5.15 ఎకరాలు పట్టాభూమి ఉందని, 20 ఏళ్లగా నుంచి సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నాడు. అందులో ఫారెస్ట్ భూమి ఉందని, సాగు చేయకుండా మూడు రోజులుగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపించాడు. రాళ్లను తొలగించేందుకు జేసీబీ తీసుకొస్తే వాహనం వెళ్లకుండా అడ్డుకోవడంతోపాటు తనపై దౌర్జన్యానికి దిగారని వాపోయాడు.


ఫిర్యాదు పత్రం చూపుతున్న బాధిత రైతులు

నిస్వార్థ సేవకులకే సమాజంలో గుర్తింపు

గుర్రంపోడు : నిస్వార్థ సేవకులకే సమాజంలో గుర్తింపు లభిస్తుందని పిట్టలగూడెం జెడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ హెచ్ఎం నకరేకంటి యాదయ్య అన్నారు. శుక్రవారం పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు, ఉద్యోగ విరమణ పొందిన రికార్డు అసిస్టెంట్ సుంకిరెడ్డి అనంతరెడ్డికి జరిగిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు గీత, వీరస్వామి, శేఖర్, విజయ్‌పాల్, రఘునాద్‌రెడ్డి, శ్రీనివాసులను, పదవీ విరమణ పొందిన అనంతరెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మంజుల, యాదగిరి రెడ్డి, సైదయ్య, అద్దంకి సునీల్, అశోక్‌రెడ్డి, శ్రీనివాసులు, రేఖ, అనంతరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

వేములపల్లి (మాడ్గులపల్లి): మాడ్గులపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు చింతకాయల రామచంద్రు, కొల్లోజు అరుణ్‌కుమార్‌ను మండల నోడల్ అధికారి సీహెచ్.వెంకటమ్మ శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న


గుర్రంపోడు: పిట్టలగూడెంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్లేట్లు బహూకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్రాములు, యాదగిరి, లింగయ్య, వెంకన్న, మాధురి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సత్కారం

అడవిదేవులపల్లి : ఉద్యోగులకు బదిలీ అనేది సహజమని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రమావత్ వరలక్ష్మి అన్నారు. శుక్రవారం అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రాం నాయక్ , రమాదేవి, గోపిలు బదిలీపై వెళ్తున్నందున ఉపా


వేములపల్లి: ప్లేట్లు అందిస్తున్న ఉపాధ్యాయులు


అడవిదేవులపల్లి మండలంలో..

ధ్యాయులు, విద్యార్థులు వారిని సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు శ్రీనివాస్, కె.శ్రీనివాస్, అమటి గురువయ్య, వెంకయ్య, మాజీ ఎంపీటీసీ సుమన్, బాలునాయక్, పీక్లనాయక్, పాఠశాల హెచ్ఎం స్టీవెన్‌కుమార్ ఉన్నారు.

పూజా సామగ్రి అమ్మకాలకు బహిరంగ వేలం

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని వాడపల్లి శ్రీమీనాక్షి అగస్తేశ్వరస్వామి ఆలయం వద్ద ఆగస్టు 1నుంచి వచ్చే ఏడాది జూలై 31 వరకు పూజా సామగ్రి అమ్మకాలకు శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ కొండూటి సిద్దయ్య తెలిపారు. కొబ్బరికాయలు, పూజా సామగ్రి అమ్మకానికి నిన్నెబోయిన రాజు రూ.5.60లక్షలు, లడ్డూ పులిహోరా విక్రయానికి కాచిరాజు నాగేశ్వర్‌రావు రూ.4.75 లక్షలకు దక్కించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ మృత్యుంజయశాస్త్రి, అనిమిరెడి వరలక్ష్మి, లలిత, తిరుమల్‌రెడ్డి, బ్రహ్మం, సర్వయ్య, తరుణ్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

నిడమనూరు: పీఆర్‌టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని యూనియన్ మండల అధ్యక్షుడు పాంపాటి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత్వాలు జారీ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుంకరి భిక్షంగౌడ్, మేకల జాన్‌రెడ్డి, నామిరెడ్డి వెంకట్‌రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

ఎన్ఎంఆర్‌లను క్రమబద్ధీకరించాలని మంత్రికి వినతి

మిర్యాలగూడ: ఎన్ఎస్పీలో పనిచేస్తున్న తమను క్రమబద్ధీకరించాలని కోరుతూ ఎన్ఎంఆర్‌లు శుక్రవారం హైదరాబాద్‌లో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లగా ఎన్ఎస్పీలో ఎన్ఎంఆర్‌లుగా పనిచేస్తున్నామని తెలిపారు. నిత్యం విధి నిర్వహణలో కాల్వల వెంట తిరుగుతున్నామని, పనికి తగ్గ వేతనం అందడం లేదని ఆవేదనవ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎంఆర్‌ల సంఘం నాయకులు రాములు,


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎంఆర్‌లు

మూర్తుజా, మహేబలి, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వనభోజనాలు

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ పట్టణంలోని రైల్వేస్టేషన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం వనభోజన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులందరూ ఒకచోట వంటలు చేసుకుని భోజనాలు చేశారు. ఆటో యూనియన్ రాష్ట్ర నాయకుడు మహ్మద్‌నాజర్ అలీ మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యతతో ఉండి సమస్యలపై పోరాటాలు చేసి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైల్వేస్టేషన్ ఆటో యూనియన్ అధ్యక్షుడు కొండల్‌గౌడ్, కార్మికులు లక్ష్మీనారయణ, నాగరాజు, ఖాదర్, కాశయ్యాచారి, రాములు, షాకీర్, ఇబ్రహీం, జాంగీర్ తదితరులు పాల్గొన్నారు.


వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు

యువత దేశ రక్షణకు ముందుకు రావాలి


దేవరకొండలో ఆర్మీ ఉద్యోగి శ్రీనయ్యను సన్మానిస్తున్న ఎస్‌వీటీ


త్రిపురారం : మిట్ట శ్రీనివాస్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

దేవరకొండ: యువత దేశ రక్షణకు ముందుకు రావాలని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ ఫణిందర్ కోరారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మీలో పనిచేసిన సైనికులను అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌వీటీ, మాజీ ఆర్మీ ఉద్యోగి జక్కుల శ్రీనయ్య, భాస్కర్‌రెడ్డి, ఉమామహేష్, వాసు ఉన్నారు.

త్రిపురారంలో అమర వీరులకు నివాళి

త్రిపురారం : విజయ దివస్ కార్యక్రమంలో భాగంగా జనగణమన ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండలంలోని కొణతాలపల్లి గ్రామానికి చెందిన అమరవీరుడు మిట్ట శ్రీనివాస్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో విష్ణు కుమార్, కటకం మల్లికార్జున్, జనకిరాం రెడ్డి, బైరం శ్రీను, లక్షణ్ పాల్గొన్నారు.

నూతన చట్టాలపై నేడు అవగాహన సదస్సు

మిర్యాలగూడ టౌన్ : నూతన చట్టాలపై శనివారం నల్లగొండలో నిర్వహించే అవగాహన సదస్సును విజయవంతం చేయాలని న్యాయవాదులు కోరారు. శుక్రవారం స్థానిక కోర్టు అసోసియేషన్ భవనం వద్ద న్యాయవాదులు విలేకరులతో మాట్లాడారు. సదస్సుకు హైకోర్టు న్యాయవాది వంశీధర్‌రెడ్డి, మహిళా లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి, కేశవ్ మెమోరియల్ లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి హాజరవుతున్నారని తెలిపారు. సదస్సుకు న్యాయవాదులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి సకినాల వేలాద్రి, కోశాధికారి పవన్‌కుమార్, మిర్యాలగూడ న్యాయవాద పరిషత్ అధ్యక్షుడు మల్లేష్, గూడూరు శ్రీనివాస్‌రావు, ఎస్ఆర్‌కె ప్రభాకర్, మంజూనాథ్, మట్టయ్య, రాజశేఖర్, పల్‌రెడ్డి రమణారెడ్డి, దేవులపల్లి శ్రీనివాసాచారి, మేక కుమార్‌రెడ్డి తదితరులున్నారు.


మిర్యాలగూడలో మాట్లాడుతున్న న్యాయవాదులు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల దహనం


దేవరకొండ : బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు


మిర్యాలగూడలో నిరసన తెలుపుతున్న నాయకులు

దేవరకొండ: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ డిమాండ్ చేశారు. విద్యారంగానికి 7.3శాతం నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకొండలోని ప్రధాన రహదారిపై బడ్జెట్ ప్రతులను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా హామీలను అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో యూనివర్సిటీలు పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగ సంస్థల బలోపేతానికి కృషి చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కార్తీక్, గణేష్, వంశీ, సంతోష్, చరణ్‌తేజ్, అఖిల్, హన్మంతు, శివ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్ననాయక్ అన్నారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. గత ఓటాన్ అకౌంట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధుల కంటే ప్రస్తుత బడ్జెట్‌లో తక్కువగా కేటాయించారని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి సారించడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, లేనట్లయితే ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తరుణ్, చంటి, శ్రీకాంత్, మనోజ్, విజయ్, రఫీ పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్: విద్యా రంగాన్ని నీరుగార్చేలా రాష్ట్ర బడ్జట్ ఉందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్ డిమాండ్ చేశారు. విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. బడ్జెట్‌లో గతంలో కంటే విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడం దారుణమని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జగన్, సైదానాయక్, సుమాన్, ప్రసన్న, వీరన్న, మనీ, నాగపుష్ప, అనిల్, సమీర్, చరణ్, వెంకటేశ్వర్లు, బాబి తదితరులున్నారు.

కొండమల్లేపల్లి : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లిలో రాష్ట్ర బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. బడ్జెట్‌లో పాఠశాలలు, ఇంటి ఇంటిగ్రేటెడ్ గురుకులాల గురించి ఊసే లేదని ఆరోపించారు. కార్యక్రమంలో చరన్, ఇద్దిరాములు, రాకేష్, శివయ్య, అరవింద్, మహేస్, మౌనిక, స్వాతి, మంజుల, చందన పాల్గొన్నారు.

విద్యారంగానికి నిధులు పెంచాలి

హాలియా : విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగదీశ్, కోరే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి నిధులను పెంచాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జానీ, వరప్రసాద్ ఉన్నారు.